మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

గురువారం, నవంబర్ 9, 2023 పేజీలు :

## భారీ ర్యాలీతో నేడు నామినేషన్ వేయనున్న నాయిని



**హన్మకొండ, నవంబర్ 8, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నాయిని రాజేందర్ రెడ్డి రేపు ఉదయం 9 గంటలకు హన్మకొండ వేయిస్తంభాల గుడి నుండి భారి ర్యాలితో బయలు దేరి డిఆర్డిఒ ఆఫీస్ లో నామినేషన్ దరఖాస్తు చేయనున్నారు. నాయిని రాజేందర్ రెడ్డికి మద్దతుగా ఈ ర్యాలిలో ప్రజాసంఘాలు, విద్యార్థులు, ఉద్యమకారులు, నిరుద్యోగులు, కవులు, కళాకారులు, నగర ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆశీర్వదించాలని కోరారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- సింగపురం ఇందిరకు బ్రహ్మరథం పట్టిన మండల ప్రజలు





**రఘునాథపల్లి, నవంబర్ 8, మనం న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కుర్చపల్లి, అయ్యవారిగూడెం, దాసన్నగూడెం, కోమల్ల గోవర్ధనగిరి గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. డప్పు సప్పుల నడుమ బతుకమ్మలతో ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో అధికారంలో ఉన్నప్పుడు దళిత గిరిజన సంక్షేమ పథకాలలో పెద్దపీట వేసినట్టే రారున్న రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి రాగానే మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, యువ వికాసం, ఇందిరమ్మ ఇల్లు చేయూత వంటి ఆరు పథకాలను వెంటనే అమలు తీసుకొస్తామని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారని అన్నారు. మీరు నా కోసం కష్టపడి కాంగ్రెస్ ను ఆదరిస్తే వచ్చే ఐదేళ్లలో మీ అభివృద్ధి కోసం నేను కష్టపడతానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకోలేదు అని అన్నారు. దళితులకు మూడెకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగులకు ఉద్యోగ భృతి లాంటి హామీలను -మిగతా 2లో

### ప్రజా దీవెన పాదయాత్రలో

## కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి



**హన్మకొండ, నవంబర్ 8, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి ప్రజా దీవెన పాదయాత్రలో భాగంగా జిడబ్ల్యుఎంసి 58వ డివిజన్ లో బాలయ్య హెటల్ వద్ద ప్రజాదీవెన యాత్ర ప్రారంభమై టిఎన్జిఒఎస్ కాలని, వాటర్ ట్యాంక్, మస్జిద్, ఇందిరానగర్, ఎస్సి కాలని, జీసస్ విగ్రహం, సెయింట్ పీటర్స్ చర్చి, వడ్డేపల్లి , తాళ్ళపల్లి, ఎస్సి కాలని, సియోను మందిరం, బిసి కాలని, ఐపిసి చర్చి నుండి సాగి రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టింది. ఈ రోజు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కింది, ఈ ప్రభుత్వానికి కమిషన్ల పై ఉన్న శ్రద్ధ అభివృద్ధి పై లేదు. కమీషన్లకు కక్కుర్తి పడుతూ అభివృద్ధి పనులలో అంతులేని అవినీతికి పాల్పడుతున్నారు. మీరు ఒకసారి ఆలోచించండి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటి, బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న తేడా, కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఉన్న గ్యాస్ ధర 400 వందలు ఉండే ఈ రోజు గ్యాస్ ధర మొన్నటి వరకు 12 వందలకు చేరుకుంది, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో 11 రకాల సరుకులు ఇచ్చినం. నేడు ఈ బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం ఒక బియ్యం మాత్రమె ఇస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇండ్లు ఇచ్చి ఆదుకున్నాం తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న పేద ప్రజలకు ఇంతవరకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదు ఈ ప్రభుత్వం, ప్రజలారా మీరు ఒక సారి ఆలోచించండి కాంగ్రెస్ ప్రభుత్వం ఏ రకంగా ప్రజలకు సేవ చేసిందో అభివృద్ధి జరగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.

### ప్రచారంలో దూసుకుపోతున్న

## పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి

- అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చిన కేసీఆర్ ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నాడు
- కాంగ్రెస్ చేసిన అభివృద్ధి పనులే ఇప్పటికీ గ్రామాల్లో కనిపిస్తున్నాయి
- కలిసి పని చేద్దాం అభివృద్ధి చేసుకుందాం
- రాబోయేది మన కాంగ్రెస్ ప్రభుత్వమే
- కాంగ్రెస్ నేత రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, నవంబర్ 8, మనం న్యూస్ :** పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు. ఊరూరు, వాడ వాడ ప్రతి తండా, తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలపై ప్రచారం చేస్తున్నారు. రేవూరి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం వస్తుందని, ప్రతి ఎకరాకి నీళ్లు వస్తాయి అని, రాష్ట్రంలో ప్రతి ఊరిలో అభివృద్ధి జరుగుతుందని, నిధులు వస్తాయని కేసీఆర్ చెప్పిన మాటలు నమ్మి వందల మంది విద్యార్థులు చనిపోయారని, సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటిస్తే ఇప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని ఏలుతున్నది ఎవరో ఒకసారి మీరు ఆలోచించండి అన్నారు. ఎంతోమంది ఉద్యమం చేస్తే తాను ఒక్కడినే ఉద్యమం చేసిన అని చెప్పిన కేసీఆర్ తర్వాత తెలంగాణను బాగు చేస్తానని చెప్పి తెలంగాణ ప్రజల బతుకులన్నీ బుగ్గిపాలు చేశారని మండిపడ్డారు. 2004 నుండి 2014 వరకు -మిగతా 2లో

### ఆదరించండి..

## అభివృద్ధి చేస్తా

- బిఆర్ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్
- ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు



**పర్వతగిరి, నవంబర్ 8, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశా. మూడోసారి గెలిపిస్తే మొదటి, రెండవ దాని కంటే ఎక్కువ అభివృద్ధి చేసి చూపిస్తా' అని వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. మండలంలోని వడ్లకొండ, రోళ్లకల్, నారాయణ పురం, ఇస్లావత్ తండా, దౌలత్ నగర్, గోరుగుట్ట తండా, -మిగతా 2లో

# దేవతలారా దీవించండి

**-జనగామ ప్రజల అపూర్వ స్పందన**

**-పోచమ్మ దేవాలయంలో పల్లా సతీమణి నీలిమ పూజలు**



**జనగామ, సెప్టెంబర్ 8, మనం ప్రతినిధి :** ప్రాంత అభివృద్ధి కోసం తపన పడుతున్న నియోజకవర్గ ప్రజల కోరిక త్వరలోనే తీరబోతుందని, ఏ వైపు చూసినా ప్రజల అపూర్వ స్పందన, ఈ ఉత్సాహం చూస్తుంటే కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్నట్లు అనిపిస్తుందని, కేసీఆర్ పంపించిన రామబాణం లాంటి పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపించండని జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి సతీమణి నీలిమ అన్నారు. జనగామలో నలువైపుల ఉన్న గ్రామదేవతల, ప్రజల ఆశీర్వాదం పల్లాకు తప్పకుండా ఉంటుందని నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాంతానికి పంపించాడని ఈ ప్రాంత అభివృద్ధి కోసం తపన పడుతున్న జనగామ ప్రజల కోరిక త్వరలోనే నెరవేర బోతుందన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రఘు సల్లకి పిహెచ్‌డి డాక్టరేట్ అవార్డు





**హసన్‌పర్తి, నవంబర్ 8, మనం న్యూస్ :** హసన్‌పర్తి మండల కేంద్రంలోని ఎర్రగట్టుగుట్ట వద్దగల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఈ నెట్వర్క్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న రఘు సల్లకి హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీహెచ్‌డి డాక్టరేట్ అవార్డు ప్రధానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు. బుధవారం కళాశాలలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అశోక్ రెడ్డి మాట్లాడుతూ రఘు సల్లకి తన పీహెచ్‌డి థిసిస్ ను ఏ కన్వలుసనల్ న్యూరల్ నెట్వర్క్ మోడల్ ఫర్ ఆటోమేటిక్ సెగ్మెంటేషన్ ఆఫ్ బ్రెయిన్ ఎంఆర్ఐ ఇమేజెస్ శీర్షికతో సమర్పించారని తెలిపారు. హైదరాబాదులోని వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సిఎస్ఈ డిపార్ట్మెంట్ హెచ్ఒడి ప్రొఫెసర్ టి ఆదిలక్ష్మి పర్యవేక్షణలో ఆయన పరిశోధన చేసినట్లు తెలిపారు. బ్రెయిన్ ఎమ్మారై చిత్రాలలో బ్రెయిన్ ట్యూమర్లను గుర్తించడానికి, విభజించడానికి రఘు సల్ల ఒక ప్రత్యేకమైన డీప్ లెర్నింగ్ మోడల్ ను రూపొందించారని తెలిపారు. ఇది మొత్తం కణితి ప్రాంతం మరియు మెదడు ఎం ఆర్ ఐ చిత్రాలలో సబ్ ట్యూమర్ ప్రాంతాలను విభజించి తదుపరి రోగ నిర్ధారణ చికిత్స ప్రణాళిక కోసం వైద్యులకు సహాయపడుతుందని తెలిపారు. కళాశాల యజమాన్యం మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## గాలి అనిల్‌కుమార్‌కు జన నీరాజనం

**నర్సాపూర్, మనం న్యూస్ :** నర్సాపూర్ కాంగ్రె స్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ నామి నేషన్ వేశారు. ప్రజలు ఆయన కు బ్రహ్మ రథం పట్టారు. ఆయన వెంట వెళుతూ ఘన స్వాగతం పలికారు. అత్యధిక మెజారీ టితో ఆయనను గెలిపిం చుకుంటామన్నారు.



# జన సందోహం నడుమ కేఆర్ నాగరాజు నామినేషన్ దాఖలు

**వర్ధన్నపేట, నవంబర్ 8, మనం న్యూస్ :** కాంగ్రెస్ కార్యకర్తల సమూహాన్ని చూసి ప్రత్యర్థులకు ముచ్చేమాటలు పట్టాయి. జై కాంగ్రెస్ నినాదాలతో వర్ధన్నపేట పట్టణ కేంద్రం మర్మోగింది. మునుపెన్నడు లేని రీతిలో సిపిఎం, సిపిఐ కార్యకర్తలు హాజరైనారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు బుధవారం రోజున అత్యంత జన సందోహం నడుమ కార్యకర్తల జై నాగరాజు జై కాంగ్రెస్ నినాదాల నడుమ ఐనవోలు మల్లికార్జున స్వామి ని దర్శనం చేసుకుని అధిష్టానం అందించిన బి ఫామ్ కి పురోహితులచే పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పురోహితులచే తీర్థ ప్రసాధాలు స్వీకరించిన అనంతరం ఐనవోలు మండల కేంద్రంలో కొందరు బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారికి కండువాకప్పి పార్టీ లోకి ఆహ్వానించిన తరువాత అక్కడి నుండి అశేష జన సందోహం నడుమ



పున్నెలు, పంథిని, కాట్రియాల, ఇల్లంద గ్రామాల మీదుగా నియోజకవర్గ కేంద్రానికి చేరుకోగానే నియోజకవర్గం లోని పర్వతగిరి, హాసన్‌పర్తి మండలాల నుండి వచ్చిన కార్యకర్తలు నాగరాజు కి స్వాగతం తెలిపిన అనంతరం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అత్యధిక జన సందోహం నడుమ నామినేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గత కొన్ని ఏండ్ల నుండి ప్రత్యేక తెలంగాణ సాధించాలనే కళ ను రాష్ట్ర ప్రజలకు ప్రసాధించిన సోనియమ్మ కి మన రాష్ట్ర ప్రజలు రుణపడి ఉండాలని అందుకు కృతజ్ఞతగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కి అధికార పట్టం కట్టె భాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. వర్ధన్నపేట నియోజకవర్గం లో స్థానికేతర పందికొక్కు చొచ్చుకుని వచ్చిందని దాన్ని స్థానిక ప్రజలు తన్ని తరిమికొట్టే సమయం ఆసన్నమైందని, భూ కబ్జాలతో చెరువులకు చెరువులు మింగటం కాంట్రాక్టర్ అవతారం ఎత్తి వందలకోట్లు దండుకుని ఆ డబ్బుతో ఓట్లను కొని మరోమారు ఎమ్మెల్యే అవతారం ఎత్తలని చూస్తున్న వారికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఇక్కడ ప్రజలే రాజు ప్రజలే మంత్రి వారి నిర్ణయమే శరణ్యమని అత్యధిక మెజార్టీ ని చూసి ప్రత్యర్థులకు కళ్ళు చెమ్మగిల్లాలని కోరారు. నాగరాజు వెంట కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వరద రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ దొమ్మటి సాంబయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎన్నికల రాష్ట్ర ఇంచార్జ్ రవీంద్ర దళ్వి, సీనియర్ అడ్వొకెట్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా,నియోజకవర్గ మండలాల అధ్యక్షులు, వివిధ గ్రామాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత మాజీ జెడ్పిటిసి లు ఎంపిటిసి లు సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదరించండి.. అభివృద్ధి చేస్తా..

**మొదటి పేజీ తరువాయి...** జమాలపురం, తురకల సోమారం, చౌటపెల్లి గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామగ్రామాన మహిళలు బతుకమ్మలు, బోనాలు, కోలాటాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. డప్పుచప్పుళ్లు, జై బీఆర్ఎస్ నినాదాలతో ఎన్నికల ప్రచారం హోరెత్తింది. గ్రామాలన్నీ గులాబీమయంగా మారాయి. ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరిస్తూ జోష్‌గా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి రమేష్ పలు గ్రామాల కూడళ్ల లో మాట్లాడారు. 2014,2018 సాధారణ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా తనను వర్ధన్నపేట ప్రజలు ఆదరించి రాష్ట్రంలోనే రెండవ అత్యధిక మెజారిటీతో విజయాన్ని అందించారని, మూడవసారి కూడా కేసీఆర్ ఆశీర్వాదం తో వర్ధన్నపేట బి ఆర్ ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు లక్ష ఓట్ల మెజారిటి వచ్చేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. గత 10 సంవత్సరాలుగా తెలంగాణ ప్రజల కష్ట సుఖాల లో అండగా ఉండి కడుపులో పెట్టుకుని చూసుకున్నానని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతే మారుమూల తండాలను గ్రామ పంచాయతీ లుగా ఏర్పాటు చేసుకొని అభివృద్ధి బాటలు వేశానన్నారు, కేంద్రం లోని బి జె పి ప్రభుత్వం మోటర్లకు మీటర్లు పెట్టాలంటే పెట్టమని తెగేసి చెప్పి తెలంగాణ రైతుల కన్నీరు తుడిచి వారికి రైతు బంధు, రైతు బీమా, అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని, దేశంలోనే అత్యధిక మందికి పెన్షన్లు ఇస్తున్న ప్రభుత్వం తమదన్నారు, కష్టపడ్డా కార్యకర్తలకు వచ్చే ప్రభుత్వం లో సముచిత స్థానం ఇవ్వడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉన్న హామీలను తెలంగాణ ప్రజల ఆకాకక్షల మేరకు గడప గడప కు వెళ్లి చేసిన అభివృద్ధి తో పాటు ప్రజలకు వివరించి ఓటు అడగలన్నారు, తెలంగాణ అభివృద్ధి పట్ల చిత్త శుద్ధితో పని చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకే ఓటు అడిగే హక్కు ఉందన్నారు. ఈ కార్యక్రమం లోఎంపీపీ కమల, జెడ్పిటీసీ సింగ్ లాల్, మాజీ జెడ్పిటీసీ లు మేడిశెట్టి రాములు, పంతులు, పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్,వైస్ ఏపీపీ రాజేశ్వరరావు, జెడ్పీ కో ఆప్షన్ సర్వర్, మాజీ ఏ ఎం సి మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ లు యుగేందర్ రావు, ఏకాంతం, మాజీ ఎంపీపీ రంగు రజిత, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, వర్ధన్నపేట బీఆర్ఎస్ పార్టీ ఎలక్షన్ అబ్జర్వర్ కరిమిళ్ళ బాబురావు, ఎంపిటిసిలు లావణ్య, రాజు, భాస్కర్, సర్పంచ్ లు మహేష్, దేవేందర్, రమేష్, వెంకన్న, ఆయా గ్రామాల ఇంచార్జి లు, మండల సమన్వయ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న...

**మొదటి పేజీ తరువాయి...** కాంగ్రెస్ పాలన ఎట్లా ఉండే 2014 నుంచి ఈ టీఆర్ఎస్ పాలన ఎలా ఉందో మీరు ఒకసారి ఆలోచించండి అని అడిగారు. 2014 నుంచి ఇప్పటివరకు బంగారు తెలంగాణలో కేసీఆర్ మాటలు నమ్మి ఎన్ని కుటుంబాలు బాగుపడ్డాయని ప్రశ్నించారు. ఎంతమంది పేదవాళ్లకు డబుల్ బెడ్ రూమ్ లు, దళిత బందు, అలాగే దళితులను ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన ఒకమాట కూడా నెరవేర్చలేదని విమర్శలు గుప్పించారు. మరోసారి కేసీఆర్ ఎత్తులకు మోసపోవద్దన్నారు. బంగారు తెలంగాణ రూ. 5 లక్షల కోట్ల అప్పులలో ఉందని, అలాంటి స్థితిలో ఉన్న రాష్ట్రం బంగారు తెలంగాణ అని ఎలా అవుతుందని ప్రశ్నించారు. తెలంగాణ వస్తే కాపలా కుక్కలా ఉంటానన్న కేసీఆర్ మాట తప్పి కుటుంబ పాలనకు తెరతీసాడన్నారు. ప్రచారంలో రేవూరి ప్రకాశ్ రెడ్డి గారికి అండగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, కర్ణాటక కాంగ్రెస్ అబ్జర్వర్ శ్రవణ్, కాంగ్రెస్ నాయకులు గన్నోజు శ్రీనివాస్, ఎంపీపీ భీమగాని సౌజన్య, జిల్లా నాయకులు చాడ కొమురా రెడి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



**మొదటి పేజీ తరువాయి...** నెరవేర్చ లేని బిఆర్ఎస్ నాయకు లు ఓటు ఎలా అడుగు తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, ఎంపీటీసీలు అలిబిల్లి కృష్ణ, కొమురెల్లి, బానోత్ బిక్షపతి నాయక్, నాయకులు గాదె రమేష్, లింగాల సుభాష్ రెడ్డి, మంద రమేష్, తోటకూర రమేష్, జోగా రెడ్డి, మినుముల వెంకట్ రెడ్డి, మినుముల యాదిరెడ్డి, కంసాని మధుసూదన్ రెడ్డి, కాబట్టి భాస్కర్ యాదవ్, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు నీలం యువరాజ్, జీడి కంటి రాజ్ కుమార్, యువజన నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, మండల అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ సర్పంచ్, నాయకులు



**పాలకుర్తి, నవంబరు 8, మనం న్యూస్ :** దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణ మూర్తి గౌడ్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, సీతారాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడు వరికెల రతన్ జీ అధ్వర్యంలో సీతారాంపురం గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ రెడ్డి రాజుల రమేశ్ తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ వార్డు మెంబర్ నిమ్మల గణేష్, గ్రామ మాజీ అధ్యక్షుడు దూడల రాజు, గ్రామ యూత్ అధ్యక్షుడు ఆలకుంట్ల ప్రవీణ్, గుంటి భీమేష్, వన్నెకాల కుమార్, ఎలుకపెల్లి నాగరాజు, బోనాల సత్తయ్య, ఫైండ్ల అశోక్, పైండ్ల వీరయ్య, కూరాకుల ఎల్లయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓడపల్లి రవీందర్, గ్రామ ప్రధాన కార్యదర్శి బస్వ జాంగిర్, మండల యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకయ్య,గ్రామ యూత్ అధ్యక్షుడు పైండ్ల అనిల్, బస్వ సోమయ్య, రవీందర్, నరసయ్య,కందుల భాస్కర్, లడే నరేందర్, చీమల బీరయ్య, ఆలకుంట యాదయ్య, వన్నెకాల బాలరాజు, పెద్ది సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీల్లో చేరిక



**పాలకుర్తి, నవంబర్ 08, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని పెదబాయి తండా గ్రామానికి చెందిన అధికార పార్టీ సర్పంచ్ వాంకుడోత్ సునీత రమేష్, మాజీ ఉపసర్పంచ్ వాంకుడోత్ అంజయ్య, యూత్ నాయకులు వాంకుడోత్ సురేష్ లు బుధవారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి, ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ అభ్విద్ధికి కలిసి వస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, లక్ష్మకాపల్లి గ్రామ అధ్యక్షులు జంపాల శ్రీనివాస్, మంగు నాయక్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాటోత్ రాము నాయక్, నర్సింహ నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి బ్రిడ్జి వద్ద వాహన తనిఖీ



**వాజేడు, నవంబర్ 8, మనం న్యూస్ :** మండల పరిధిలో గల పూసూరు గ్రామంలో గోదావరి బ్రిడ్జి వద్ద 163 వ జాతీయ రహదారిపై స్థానిక ఎస్సై చల్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం విస్తృతంగా వాహన తనిఖీ చేపట్టారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేలా పోలీస్ బలగాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.

# నరేందర్‌కు జై కొట్టిన వరంగల్ పట్టణ గిరిజన సంక్షేమ సేవా సంఘం





- వృత్తి రీత్యా 4 రాష్ట్రాల్లో ఉన్న ఎరుకల కులస్తులు నరేందర్ కు మద్దతుగా ఓరుగల్లు
- నరేందర్ కే మా ఓటు అంటూ రూ.100 స్టాంప్ పేపర్ పై ఏకగ్రీవ తీర్మానం
- ఏకగ్రీవ తీర్మాన ఆమోద పత్రం ఎమ్మెల్యే కు అందజేత

వరంగల్, నవంబర్ 8, మనం న్యూస్ : వరంగల్ పట్టణ గిరిజన సంక్షేమ సేవా సంఘం (ఎరుకల) వారి ఆధ్వర్యంలో శంభునిపేట ఆర్ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సభకు బిఆర్ఎస్ వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చరిత్రలో ఎక్కడా చూడని విదంగా వరంగల్ పట్టణ గిరిజన సంక్షేమ సేవా సంఘం (ఎరుకల) వారు నాలుగు రాష్ట్రాల్లో ఉన్న గిరిజనులంతా ఏకమై ఎమ్మెల్యే నరేందర్ కు మద్దతుగా ఓరుగల్లుకు వచ్చి తమ అభివృద్ధి సంక్షేమానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే నరేందర్ కారు గుర్తుకే మా ఓటు వేస్తామంటూ రూ.100 స్టాంపు పేపర్ పై రాసి ఏకగ్రీవ తీర్మానం చేసి ఆమోద పత్రాన్ని ఎమ్మెల్యే నరేందర్ కు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛందంగా మేమంతా ని వెంట నడుస్తాము అంటూ వివిధ డివిజన్ల నుండి వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ 100 రూపాయల స్టాంప్ పేపర్ మీద మా ఓట్లన్నీ మీకే అని రాసి ఇచ్చిన చరిత్ర కేవలం మీకే ఉంది ఆ అదృష్టం నాకే దక్కింది మీ అభిమానానికి ధన్యుడిని ఎక్కడా లేని విదంగా మీరంతా అబ్బురపడే విదంగా మీకు కమ్యూనిటీ హాల్ కట్టిస్తా, మీ కోసం మీ ఇంటి మనిషిగా ఎల్లప్పుడూ అండగా ఉంటా మీకు పట్టాలు, గృహాలక్ష్మి, డబల్ బెడ్ రూమ్ లు అన్ని అందిస్తూ సబ్బండ జాతికి గొప్పగా తోడ్పాటునందించి కాపాడుకునే జిమ్మేదారి నాది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పోశాల పద్మ స్వామి గౌడ్, సోమిశెట్టి ప్రవీణ్, భోగి సువర్ణ సురేష్, ఎరుకల సంఘ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, వివిధ డివిజన్ అధ్యక్షులు, మైనారిటీ నాయకులు ఉల్ఫత్, ఫకీర్ సంఘం అధ్యక్షులు ఫక్రోద్దీన్, అహ్మద్ ఖాన్, ఆఫ్రిన్ సుల్తానా, బిఆర్ఎస్ నాయకులు దుబ్బ శ్రీనివాస్, మర్రి శ్రీనివాస్, ఏలీయా, ఆదిత్య రాజారామ్, భిక్షపతి, వాహిద్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- లీడ్ ఫౌండేషన్ నిర్వాహకురాలు శోభా, రవికుమార్




చెన్నారావుపేట, నవంబర్ 8, మనం న్యూస్ : చెన్నారావుపేట మండల కేంద్రంలో ని కేజీబీవీ పాఠశాలలో లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో లీడ్ ఫౌండేషన్ నిర్వాహకురాలు శోభా రవికుమార్, సీనియర్ టీచర్ సృజన విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్నారి బాలబాలికలను వివిధ రకాలైన లైంగిక వేధింపుల నుండి రక్షించడానికి ఏర్పాటు చేసిన పోక్సో ఆక్ట్ గురించి ఉదాహరణలతో సహా, ప్రతి ఒక్కరూ ఈ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ చట్టం అమల్లోకి వచ్చి 10 ఏళ్లు అయినా కూడా ఇంకా సరైన అవగాహన లేకపోవడం ఎంతో బాధాక రమని శారీరకంగా, మానసి కంగా చిన్నారులు ఆనందకరమైన బాల్యాన్ని పొందడం వారి హక్కు అన్నారు. లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదివేల మంది విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించేలా సద స్సులు నిర్వహిస్తామని ఈ సందర్భంగా శోభా రవికుమార్ అన్నారు.కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి రెండింతల అభివృద్ధి చేస్తా



**నర్సంపేట, నవంబర్ 08, మనం న్యూస్ :** నర్సంపేట నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పెద్ది సుదర్శన్ రెడ్డి నామినేషన్ వేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా బిఆర్ ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందన్నారు. మరొకసారి నర్సంపేట ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా సిసి రోడ్ నిర్మాణం, ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, పాకాల ప్రాజెక్ట్, ప్రభుత్వ మెడికల్ కాలేజ్, ధాన్యమును నిల్వచేసే గోదాములు, మండలాలు కలుపుతూ హై లెవెల్ బ్రిడ్జిలు ఇలా రకరకాల శాఖలలో అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. నర్సంపేట అభివృద్ధి పనులలో కొన్ని పనులకు శంకుస్థాపన చేసి జీవోలు వచ్చి ఉన్నాయన్నారు. ఆ పనులన్నీ జరగాలంటే ఎమ్మెల్యే గెలిపించి అభివృద్ధి పనులను చేయించుకోవాలని అన్నారు. నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేశాను ఆశీర్వదిస్తారని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కష్ట కాలంలో మమ్మల్ని ఆదుకున్న వారికే మా ఓటు



**వరంగల్, నవంబర్ 8, మనం న్యూస్ :** కష్టసుఖాల్లో పాలుపంచుకొని, అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి, మా భాదలు పట్టించుకున్న అభ్యర్థికే తమ ఓటు వేస్తామని ఎన్టీఆర్ నగర్ కాలనీవాసులు ప్రతిజ్ఞ చేసినారు.

## సిద్దిపేటలో నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి హరికృష్ణ



**సాయినగర్ కాలనీ, నవంబర్ 8, మనం న్యూస్ :** సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హరికృష్ణ బుధవారం నామినేషన్ వేశారు. ముందుగా నామినేషన్ పత్రాలతో దేవాలయంలో పూజలు చేసిన అనంతరం నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ మరికంటి భవాని రెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్



**పర్వతగిరి, నవంబర్ 8, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ ఎన్నికల ప్రచార పర్యటనలో ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారంలో పాల్గొన్న ప్రజలకు బీఆర్ఎస్ నాయకులు డబ్బులు పంపిణీ చేశారు. సామాన్య ప్రజలకు రూ 200, బతుకమ్మ బోనాలతో స్వాగతం పలికిన మహిళలకు రూ 300 పంపిణీ చేస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులే చేప్తుండటం గమనార్హం ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

# అభివృద్ధి చేసిన ఆదరించి గెలిపించండి

**-ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



**మొగుళ్లపల్లి, నవంబర్ 8, మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని మొట్లపల్లి, ముల్కలపల్లి, పిడిసిల్ల, ఎల్లారెడ్డిపల్లి, గుండ్లకర్తి, కాసులపాడు, మెట్టుపల్లి, గ్రామాలలో నిర్వహించిన ప్రచారంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొనడం జరిగింది. ఆయనకు ఆయా గ్రామాల మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున కోలాటాలతో డప్పు చప్పుళ్ల మధ్య మంగళహారతులతో ఘన స్వాగతం పలకారు. ఈ సందర్భంగా ఆయన నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ప్రజల సంక్షేమమే ఎజెండాగా పెట్టుకొని, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చినటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సీఎంగా ప్రజలు చూడాలంటే, నిస్వార్థ సేవకుడిగా పని చేస్తూ..భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్న నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోదారి రమేష్ యాదవ్, సర్పంచుల ఫోరం మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, పిఏసిఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగరావు, జడ్పిటిసి జోరుక సదయ్య, ఎంపీపీ యార సుజాత-సంజీవరెడ్డి, మొగుళ్లపల్లి సర్పంచ్ మోటే ధర్మన్న, పిడిసిల్ల గ్రామ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి, మొట్లపల్లి సర్పంచ్ నరహరి పద్మ-వెంకటట్ రెడ్డి, ఎల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పెంతల రాజేందర్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు.

# బిజెపి అధిష్టాన పిలుపుమేరకు పని చేస్తా

**-కేంద్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమే**

**-అవాస్తవాలను కార్యకర్తలు నమ్మవద్దు**



**స్టేషన్ఘన్పూర్, నవంబర్ 8, మనం న్యూస్ :** బిజెపి రాష్ట్ర అధిష్టానం మేరకు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి గుండె విజయరామారావు గెలుపు కోసం పనిచేస్తానని రానున్నది కేంద్రంలో బిజెపి ప్రభుత్వమేనని తప్పకుండా ప్రజలు ఆశీర్వదిస్తారని పార్టీలో కొంతమంది డబ్బులు తీసుకుని పనిచేస్తానని చెప్పడంలో నిజం లేదని ఇది అవాస్తవమని దీనిని నేను ఖండిస్తున్నానని బిజెపి రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. స్టేషన్ఘన్పూర్ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుండె విజయ రామారావు టిఆర్ఎస్ పార్టీకి, రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారని కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేరారని అయితే అప్పటికే నేను ఈ నియోజకవర్గ శాసనసభకు ఒకసారి పోటీ చేశానని ఆయన బిజెపిలోకి వస్తున్న సందర్భంలో నేనిక్కడ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జిని మీరు వస్తే ఇబ్బంది అవుతుందని మాట్లాడితే నియోజకవర్గంలో టికెట్ నీకేనని దానికి నేను పోటీ రానని చెప్పిన ఆయన ఇటీవల ఆయనకు టికెట్ వస్తే శుభాకాంక్షలు తెలియజేశానని అయితే కలిసి పని చేస్తాము అంటే కనీసం పలకరింపు లేదని అన్నారు. చివరకు ఒక కార్యకర్త మీతో పాటు వెంకటేశ్వర్లు ఏడు అని అడుగుతే ఆయన డబ్బులు కావాలని అడుగుతున్నాడని చెప్పడంలో ఏ మాత్రం నిజం లేదని ఆయన అన్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ అధిష్టానం మేరకు నేను పని చేస్తానని కేంద్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనని నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేస్తున్నామని వారన్నారు. సమావేశంలో గాదెపాక శ్రీను, వంగ వేణు, నల్ల సతీష్ రెడ్డి, పల్లె నాగరాజు, వంగ నాగరాజు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే సంక్షేమానికి పెద్దపీట

**-తెలంగాణ పక్షపాతి కెసిఆర్**

**-తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తిప్పన సిద్ధులు**



**వెంకటాపురం నూగురు, నవంబర్ 8, మనం న్యూస్ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ బీఆర్ఏ నేత తిప్పన సిద్ధులు తెలిపారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు చిడం రవికుమార్ స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజల పక్షాన అనేక పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకున్న తర్వాత అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారని అన్నారు. తెలంగాణ ప్రజల పక్షపాతిగా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని ఆయన కొనియాడారు. దశాబ్దాల కాలంగా ఆంధ్ర పాలకుల దోపిడికి తెలంగాణ గురైందన్నారు. ఆనాటి ప్రభుత్వాలు చేపట్టని ఎన్నో కార్యక్రమాలను సీఎం కేసీఆర్ దిగ్విజయంగా చేపట్టి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. గత ప్రభుత్వాలకు రాణి ఆలోచనలను, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న వ్యక్తిగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంచలన నిర్ణయాలతో ప్రజాభీష్టమైన కార్యక్రమాలను తీసుకువచ్చి నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు ఆపద కాలనీ కాపీ కొట్టి అధికారంలోకి వస్తే వాటిని చేపడతామని కాంగ్రెస్, బిజెపి పార్టీలు కల్లబొల్లి కబుర్లు చెబుతున్నాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన అధికారంలో బిఆర్ఎస్ పార్టీ ఉంటేనే తెలంగాణ మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఇవన్నీ కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో విఆర్ఎస్ అభ్యర్థులను అఖండ విజయాలతో ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఏజెన్సీ ముద్దుబిడ్డ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ విఆర్ఎస్ అభ్యర్థి తెల్ల వెంకటరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఏజెన్సీలో అన్ని వర్గాల ప్రజలకు తన శక్తివంతం లేకుండా వైద్య సౌకర్యాలను అందించిన చరిత్ర తెల్ల వెంకటరావుకు ఉందన్నారు. భద్రాచలం ప్రాంతం మరింత అభివృద్ధి సాధించాలంటే తెల్లం వెంకట్రావు ను గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కు బహుమతిగా ఇవ్వాలన్నారు. మాయ మాటలు, గారడీలతో ప్రతిపక్ష పార్టీలు అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నాయని వీరిని ఓటర్లు నిశితంగా గమనించాలన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే ఆయనకు శ్రీరామరక్ష అని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లోని ప్రతి కార్యకర్త గడపగడపకు టిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తూ తమ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వెంకటాపురం వాజేడు మండలాల ఎన్నికల కో కన్వీనర్ గూడవర్తి నరసింహమూర్తి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చిడం రవికుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు, ప్రధాన కార్యదర్శి పిల్లారి శెట్టి మురళి, వేల్పురి లక్ష్మీనారాయణ, చిడం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలి

### తెలంగాణ ఉద్యమకారుల ప్రజా సంఘాల పిలుపు..



**కాటారం, నవంబర్ 8, మనం న్యూస్ :** కాటారంలో తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్ బుధవారం ఆయన మాట్లాడుతూ దేశములో మత తత్వం, రాష్ట్రంలో నియంతృత్వం, రాజ్యమేలుతున్నాయి. ఈ రెండూ దేశానికి ప్రమాదకరమే ముఖ్యంగా, బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల ఆకాక్షల మేరకు, నీళ్లు, నిధులు, నియామకాలు, మావి మాకే దక్కాలంటే సమైక్యాంధ్ర నుండి తెలంగాణను ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవాలని, తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు 12,00 మంది విద్యార్థుల బలి దానాలతో సాధించుకోవడం జరిగింది. అదే విధంగా, ఉద్యమ పార్టీగా, ఏర్పడిన టిఆర్ఎస్ పార్టీకి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను అధ్యక్షుడిగా నియమించి, ఆ పార్టీ కి అండగా ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థులు, కలిసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం, ఐక్యంగా ఉద్యమించి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని, ఇప్పుడు తన కుటుంబ పాలనలో నలుపేస్తూ, ఉద్యమ పార్టీగా ఉన్న టిఆర్ఎస్ పార్టీని, బిఆరెస్ పార్టీ గా మార్చి తెలంగాణ ప్రజల అస్తిత్వం మీద దెబ్బ కొట్టారు. అలాగే, ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఆకాంక్షలకు విరుద్ధంగా పరిపాలన చేస్తూ ప్రజల హక్కులను కాల రాస్తూ ప్రశ్నించే గొంతులను అణిచివేస్తూ నియంతృత్వ పరిపాలన కొనసాగిస్తున్నారు. అందులో బాగంగానే, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా, కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చి, రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి 65,000 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో1,30,000 కోట్ల రూపాయలు వెచ్చించి, కాళేశ్వరం మేడిగడ్డ వద్ద నిర్మించడం జరిగింది. ఆ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద అద్భుతమైన ప్రాజెక్టుగా చెప్పుకొని, తనే ఇంజనీర్ గా పనిచేసి ఇసుక దిబ్బ మీద గాలిమేడలు కట్టినట్లు, నాసిరకం పనులు చేసి, 50,000 కోట్ల రూ కమీషన్లు దొబ్బి ప్రాజెక్టు కూలిపోయే విధంగా నిర్మాణం చేయడం నిధులు నీళ్ల పాలు, కమీషన్లు కల్వకుంట్ల కుటుంబం పాలు, అన్నట్లుగా ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, నెహ్రూ కాలంలో కట్టిన నాగార్జున సాగర్, సింగూర్, నెట్టెంపాడు, లాంటి ప్రాజెక్టులు ఇంతవరకు చెక్కు చెదరకుండా ఉంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం మేడిగడ్డ వద్ద కట్టిన ప్రాజెక్టు మాత్రం కట్టిన మూడు సంవత్సరాలకే పిల్లర్లు కుంగి కూలడానికి సిద్ధముగా ఉండడం అదేవిధంగా అన్నారం బ్యారేజీ కి బుంగలు పడడం కన్నెపెల్లి పంప్ హౌస్ గోడ కూలి 5 బాహు బలి, మోటార్లు ధ్వంసం కావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం లక్ష ముప్పై వేల కోట్ల రూపాయల తో కట్టిన ఈ ప్రాజెక్టు కూలిపోవడానికి కారణం మానవ తప్పిందంగా భావిస్తూ దీనికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించి ప్రాజెక్టు కూలడానికి కారణమైన ముఖ్యమంత్రి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలలో పాల్గొనే అర్హత లేదని భావిస్తూ ఈ ఘటనకు కారణమైన బిఆరెస్ ప్రభుత్వానికి ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని, అదే విధంగా బిజెపి పార్టీ రాష్ట్రంలో కెసిఆర్ దోపిడిని వెనుక వేసుకోస్తూ కెసిఆర్ దోపిడిని అడ్డుకోవడంలో పూర్తిగా విఫలం చెందింది. బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ వాళ్ల జెండా రంగులు వేరైనా ఆ రెండు పార్టీలు ఒకటేనని ఆ రెండు పార్టీలకు రేపు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపు నిస్తున్నాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు కర్ణాటక సమ్మయ్య, కామెర గట్టయ్య, రత్నం కిరణ్ చల్ల గురుగల సంజీవ్, అక్కల బాపు, వావిలాల లక్ష్మణ్, ఈ శ్రీధర్, మండల యుగెంధర్ గట్టయ్య లు ఉన్నారు.

# మార్పు కావాలి, కాంగ్రెస్ కావాలి అంటున్న ప్రజలు



**నర్సంపేట, నవంబర్ 08, మనం న్యూస్ :** నర్సంపేట నియోజవర్గంలో ఖానాపురం, నెక్కొండ మండలాల నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రజలు మాట్లాడుతూ మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలి అంటూ నర్సంపేట కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. నెక్కొండ మండలంలోని బొల్లికొండ గ్రామానికి చెందిన సుమారు 100 కుటుంబాలు బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినామన్నారు. ఖానాపురం మండలంలో వేపచెట్టు తండా, కోమటిపల్లి తండా, రేవ తండా నుంచి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి 50 కుటుంబాలు చేరినామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బీద, మధ్య తరగతి కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని అందుకే మాధవన్న గెలవాలని కొనియాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం రాగానే గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. పోడు భూములకు హక్కు పత్రాలు కల్పిస్తామని, గిరిజనులందరికీ ఇందిరమ్మ ఇల్లు భరోసా పథకం కింద ఇంటి నిర్మాణం కోసం 6 లక్షల రూపాయలను ఇవ్వడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాటలకు మోసపోవద్దని మీకు అండగా ఎల్లప్పుడూ ఉంటానని తెలియజేశారు. పాకాల సరస్సు కింద ఉన్న కాలువలను మరమ్మత్ చేయించి రైతులకు నిరందించేలా తోడ్పడుతానని అన్నారు. డిసెంబర్ 3 న కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే ఆరు గ్యారంటీల పథకాలను వంద రోజులలో పూర్తి చేస్తామని అన్నారు. 30 వ తేదీన జరిగే ఎన్నికలలో చేతి గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘన్‌పూర్‌లో ఎస్‌కె రాజు నామినేషన్



**స్టేషన్గన్పూర్, నవంబర్ 8, మనం న్యూస్ :** స్టేషన్గన్పూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ్మూర్తికి ఎస్కె రాజు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని అనేక సంక్షేమ పథకాలను ఆనాడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టి ఉమ్మడి రాష్ట్రంలోనే స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచాడని వారు తెలిపారు. ఈ నియోజకవర్గ ప్రజలతో నాకు అనేక సంబంధాలు ఉన్నాయని ఈ నియోజకవర్గంలో పుట్టి పెరిగిన వాడిని అనేక ఇక్కడి గ్రామాలలో నాకు ఎటువంటి ఇబ్బందులు ఉంటాయి, ప్రజలే ఎటువంటి ఇబ్బందులు పడుతున్నారు, వారి కష్టసుఖాలు తెలిసిన వాడినని అందుకోసమే ఈ నియోజకవర్గంలో శాసనసభకు నామినేషన్ వేశానని ప్రజలు నన్ను ఆదరిస్తారని ఆయన అన్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగిన నేను గ్రామాలకు ప్రచారం వెళతానని కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రంలోనూ ఉన్న తెలంగాణ రాష్ట్ర సమితి ఇటువంటి అభివృద్ధి చేయలేదని అవినీతికి పాల్పడ్డారని ప్రజలకు వివరిస్తానని అనేక నిత్యవసర వస్తువుల పైన ధరలు పెరిగామని మండిపడ్డారు.

# పళ్ళ గెలుపుతో జనగామ అభివృద్ధి....

### - సర్పంచ్ కమలాకర్ రెడ్డి



**నర్మెట్ట, నవంబర్ 8, మన న్యూస్ :** పల్లా గెలుపుతోనే జనగామ నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందుతుందని కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ కమలాకర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆయన కెసిఆర్ పథకాలను లబ్ధి పొందుతున్న ప్రతి ఒక్కరు కారు గుర్తుకే వేటు వేయాలని సూచించారు. ఇతర పార్టీల వారు కల్లబోటి మాటలు చెప్పి ఓటు వేయమని అడగడానికి వస్తారని వారిని నమ్మొద్దని కెసిఆర్ ను నమ్మి మరొక్కసారి బీఆర్ఎస్ ని గెలిపించి హ్యాట్రిక్ ముఖ్యమంత్రి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో నక్కల రవి, కొన్ని చంద్రయ్య, ప్రజ్ఞాపురం చంద్రయ్య, ప్రజ్ఞాపురం శ్రీను, ప్రజ్ఞాపురం యాదగిరి, కొండ బాలయ్య, 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మొగుళ్ళపల్లి, నవంబర్ 8, మనం న్యూస్ :** మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట కుమార్, నడిగోటి రాములు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మలసాని రాజేశ్వరరావు, నీల రాజు, బండారి కొమురయ్య, బండారి బిక్షపతి, ఓనపాకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి మండలంలో పర్యటించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, నవంబర్ 8, మనం న్యూస్ :** ఈ సందర్భంగా ఆయా చోట్ల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కెసిఆర్ నాయకత్వంలో బిఅర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అవన్నీ కొనసాగాలంటే తిరిగి బిఅర్ఎస్ ను అధికారంలోకి తేవాలని ఆయన చెప్పారు.

# మరొక్కసారి ఆశీర్వదించండి, మరింత అభివృద్ధి చేస్తా





**చిల్పూర్, నవంబర్ 8, మనం న్యూస్:** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా మరొక్కసారి ఆశీర్వదించండి, మరింత అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చిల్పూర్ మండలంలోని శ్రీపతి పల్లి, లింగంపల్లి, కొండాపూర్, మల్కాపూర్, వెంకటాద్రి పేట, వెంకటేశ్వర పల్లి, తీగల తండా, రాజావరం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన ఆశీర్వాద సమావేశాల్లో పాల్గొన్న కడియం శ్రీహరి మాట్లాడుతూ గతంలో రెండు పర్యాయాలు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేశానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మరొక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి, మరింత అభివృద్ధి చేస్తానని ఆయా గ్రామాల ప్రజలకు కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కాకముందు రాష్ట్ర మంత్రిగా ఉండి అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి గ్రామంలో చేపట్టామని, తెలంగాణ వచ్చాక కూడా తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రతి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కె దక్కిందని, ఆయన బాటలోనే తాము నడుస్తూ కేసీఆర్ ఆలోచనల మేరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందు వరుసలో ఉంచేందుకు అనునిత్యం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్రంలో 24 గంటల విద్యుత్తు, సాగునీరు, తాగునీరు ఇలాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగుతున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టి నియోజకవర్గ ప్రజలకు చేదోడు, వాదోడుగా ఉంటున్న తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని ఆయన కోరారు. మాయ మాటలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే నియోజకవర్గం అదోగతి పాలవుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందజేస్తుంటే ఆ విషయాన్ని మరిచిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని కడియం శ్రీహరి అన్నారు. కర్ణాటక రాష్ట్ర ఉపముఖ్యమంత్రి తెలంగాణ పర్యటనలో భాగంగా కర్ణాటక రాష్ట్రంలో ఐదు గంటల విద్యుత్తును అందిస్తున్నామని గొప్ప చెప్పుకోవడంలో ఎలాంటి ఆంతర్యమని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి 24 గంటల విద్యుత్తును సరాపర చేస్తుంటే ఆ విషయాన్ని కాస్త పట్టించుకోకుండా తెలంగాణ రైతులను పక్క ద్రోవ పట్టించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తుందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రకటించే మాయమాటలకు లోను కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రజలు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, చిల్పూరు గుట్ట దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, చిలుకూరు ఎంపీపీ సరిత బాలరాజ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను నట్టేట ముంచింది కాంగ్రెస్ పార్టీనే

**-పరకాలలో రేవూరికి నర్సంపేట, వరంగల్ వెస్ట్ లో పట్టిన గతే పడుతుంది..**

**-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**



**దామెర, నవంబర్ 8, మనం న్యూస్** : గత 60 ఎండ్లు నమ్మి అధికారం ఇస్తే తెలంగాణాను నట్టేట ముంచింది కాంగ్రెస్ పార్టీనేనని పరకాల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని దామెర మండలం పసరగొండ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాలలో రేవూరి కి నర్సంపేట, వరంగల్ వెస్ట్ లో పట్టిన గతే పడుతుందని అన్నారు. పరకాల ప్రజలను మోసం చేయాలని వచ్చిన రేవూరి కి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంకు భారాస ప్రభుత్వమే శ్రీరామరక్ష అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక ఏం జరుగుతుందో ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక నిశ్చితాభిప్రాయం లేకుండా ఒక సిద్ధాంతం లేకుండా రాష్ట్రనీకో నీతి పెట్టిందని, కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీనే అయితే తెలంగాణలో ఎన్నికల్లో ప్రకటించిన హామీలు ఛత్తీస్‌గఢ్, రాజస్తాన్ లో అమలు చేసి ఇక్కడ ఓట్లు అడగాలన్నారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టి ఎన్నికలు అయిపోగానే బయటపడటం కాంగ్రెస్ నైజమని అన్నారు. ఎన్నికలు రాగానే వచ్చే నాయకులను నమ్మకూడదని వారిని తరిమికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఎర్రబెల్లి దయాకరన్న వెంటే వుంటాం

**-బిఆర్ఎస్‌ను మరోసారి గెలిపిస్తాం**

**-సంపూర్ణ మద్దతు తెలిపిన వావిలాల యాదవ సంఘం**



**పాలకుర్తి, నవంబర్ 8, మనం న్యూస్** : దయన్న వెంటనే ఉంటం బిఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపిస్తామని మండలంలోని వావిలాల గ్రామంలో యాదవ సంఘం నాయకులు బుధవారం తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ శాఖ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ను కలిసి తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో నాకు అండగా ఉండి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని తెలిపారు.

# తూర్పు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**-ప్రచారంలో దూసుకెళ్తున్న కొండా దంపతులు**



**వరంగల్, నవంబర్ 8, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు 42 వ డివిజన్ రుద్రమాంబనగర్ కాలనీలో స్థానిక నాయకులు పూసల కిరణ్, దామెరకొండ కరుణాకర్ ఆధ్వర్యంలో స్థానిక మహిళలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని కొండా సురేఖ సమక్షంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా మద్యం అమ్మకం



**టేకుమట్ల, నవంబర్ 8, మనం న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పై అధికారుల ఉత్తర్వుల మేరకు గర్మిళ్లపల్లి గ్రామం లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సోతుకు తిరుపతి తండ్రి ఓదేలు గ్రామం గర్మిళ్లపల్లి అనే వ్యక్తి కిరాణం షాపులో ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా మద్యం అమ్ముతున్నాడని సమాచారం మేరకు అక్కడికి చేరుకొని తనిఖీ చేయగా కాటన్ బాక్సులలో మద్యం లభించింది వెంటనే స్వాధీనం చేసుకొని తగు చర్య నిమిత్తం టేకుమట్ల ఎస్ఐ గట్ల సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ యొక్క పెట్రోలింగ్ లో పోలీస్ సిబ్బంది అమరేందర్ రెడ్డి, ఏఎస్ఐ, మహేందర్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# రైతులు కిసాన్ మేళను సద్వినియోగం చేసుకోవాలి

**-వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి**

**రఘునాథపల్లి, నవంబర్ 8, మనం న్యూస్ :** మండలంలోని ఈనెల 10న శుక్రవారం ఏరువాక కేంద్రం, యాదాద్రి భువనగిరి, కేంద్రీయ పత్తి పరిశోధన కేంద్రం నాగపూర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే కిసాన్ మేలను మండల, జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగామండల కేంద్రంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వరి,పత్తి, మొక్కజొన్న, చిరుధాన్యాలు, వ్యవసాయ సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. నిడిగొండ హైదరాబాద్ జాతీయ రహదారిపై గల హనుమాన్ గుడి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో నిర్వహించే రైతులతో చర్చ గోస్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శివలింగయ్య, ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, సమన్వయకర్త డాక్టర్ బి అనిల్ కుమార్, వ్యవసాయ శాఖ, ఉద్యానం మరియు పట్టు పరిశ్రమ శాఖ, మత్స్య శాఖ, పశు సంవర్ధన శాఖ అధికారి పాల్గొంటారు కావున రైతులు అధిక సంఖ్యలో పాల్గొని వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

# కాజీపేట శ్రీధర్మశాస్త్ర దేవాలయంలో అన్నదానం



**కాజీపేట, నవంబర్ 8, మనం న్యూస్** : శ్రీ హరిహరపుత్ర శ్రీధర్మశాస్త్ర రైల్వే దేవాలయ సముదాయము కాజీపేటలో బుధవారం అల్లమనేని సురేంద్ర రావు, బుర్ర జనార్ధన్ గౌడ్ లు దాదాపు 200 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాల పురుషోత్తం రెడ్డి, కోటగిరి సంపత్, ఆరూరి సాంబయ్య, రాజేందర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.